# నా గుండెలో.. పాలమూరు

- సాగునీరు పారించా.. కరువును పోగొట్టా..
- ‘ఉదండాపూర్’తో జడ్చర్ల సస్యశ్యామలం
- రైతుల మొఖాలు తెల్లగవుతున్నాయి
- ఇక్కడి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దద్దమ్మలు
- ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్
- పీఆర్ఎల్ఐ పూర్తయితే పుష్కలంగా జలాలు
- కరువనేది ఇక కన్నెత్తి కూడా చూడదు..
- వలసలకు కేరాఫ్‌గా మార్చింది కాంగ్రెస్సే..
- లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలి



జడ్చర్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాదసభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్


సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్


చెట్టు ఎక్కి మరీ సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న యువకులు


జడ్చర్ల సభకు బతుకమ్మలతో వస్తున్న మహిళలు

మహబూబ్‌నగర్ (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/జడ్చర్ల, అక్టోబర్ 18 :ఒకప్పుడు పాలమూరు నుంచి చూస్తే కండ్లల్లో నీళ్లు వస్తుండే.. ఎక్కడ చూసినా గంజి కేంద్రాలు, వలసలు ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయ్యే పరిస్థితి.. తెలంగాణ వచ్చినంక ఈ తొమ్మిదేండ్లలో పాలమూరు కరువును పూర్తిగా పోగొట్టామని సీఎం కేసీఆర్ అన్నారు. బుధవారం జడ్చర్ల పట్టణంలో ప్రజాఆశీర్వాద సభలో ఎన్నికల ప్రచారానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ కృష్ణానది పక్కనే పారుతున్నా సాగు, తాగునీరు ఇవ్వాలనే ధ్యాస ఆనాటి కాంగ్రెస్ నాయకులకు లేకుండేదన్నారు. ఉద్యమ సమయంలో నేను, జయశంకర్ సార్ పాలమూరులో తిరుగుతుంటే ఎక్కడ చూసినా కరువు తాండవించేదని, ఊళ్లకు ఊళ్లు వలసలు పోయేవి. బొంబాయి బస్సులు తిరుగులాడేవన్నారు. మహబూబ్‌నగర్ ప్రాంతంలో ఉన్న అడవులు కూడా బక్క చిక్కి ఉన్నామని, చెట్లు కూడా నీరులేక సన్నబడ్డాయని బాధపడిన సందార్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్‌లో గంజి, అంబలి కేంద్రాలు పడుతుంటే గుండె లవిసేలా బాధపడ్డాం, కొన్ని సార్లు ఏడ్చిన సందర్భాలు ఉన్నాయి. కృష్ణానది పక్కనే పారుతున్నా ఉమ్మడి రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రులు రావడం, పోవడం దత్తత తీసుకోవడం, నాటకాలాడడం, శిలాఫలకాలు వేయడంతోనే సరిపోయేదని ధ్వజమెత్తారు. ఉద్యమంలో నేనే పాట రాసిన ‘పక్కన కృష్ణమ్మ ఉంటే ఫలితం ఏమి లేక పాయే... పాలమూరు నల్లగొండ ఖమ్మం మెట్ట పంటలు ఎండి పాయే..’అని పాడి వినిపించారు. మీ అందరికీ తెలుసు మహబూబ్‌నగర్ నా గుండెల్లో ఉంటది.. ఇక్కడ పేదరికం ఎక్కువ ఉన్నది.. మొట్టమొదటి ప్రభుత్వం వచ్చాక లక్ష్మారెడ్డి క్యాబినెట్ మంత్రిగా ఉండే అని చెప్పారు. అప్పుడే ఈ జిల్లాకు మెడికల్ కళాశాల, డయాగ్నొస్టిక్ సెంటర్లు, డయాలసిస్ సెంటర్లు వచ్చా యి.. ఇవన్నీ ఆయన పుణ్యమే అన్నారు. కృష్ణా జల్లాలో మన హక్కు రావాలని ఆనాడు కింద మీద పడ్డాం అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు.. దద్దమ్మ ఎమ్మెల్యేలు నోళ్లు లేక అడగలేక జూరాల ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకోమన్నారు.. జూరాల అనేది బిత్తడి ప్రాజెక్టు కెపాసిటీ 9 టీఎంసీలే మనకు రెండు టీఎంసీల నీళ్లు కావాలి. మూడు రోజులు కొడితే జూరాల మొత్తం ఖాళీ అయితది, అన్ని ప్రాజెక్టులను జూరాల మీద తీసుకోవాలని ఈ సన్నాసులు చెప్పారని విమర్శించారు. మనల్ని గోల్మాల్ చేయడానికి ఆంధ్ర ముఖ్యమంత్రులు జూరాల నుంచి సోర్స్ అని పెట్టినారు.. శ్రీశైలం మీ అయ్యా జాగీరా దాంట్లో మన పైసలు లేవా అని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అక్కడ డిజైన్ చేపించామన్నారు. ఎత్తిపోతల పథకం ప్రారంభిస్తే కాంగ్రెస్ సన్నాసులు కేసులు వేసి అడ్డుకున్నారన్నారు. శ్రీశైలం నుంచి ప్రాజెక్టులు తీసుకోకుండా అడ్డుకున్నది ఎవరు అని ప్రశ్నించారు. ఈ తొమ్మిదేండ్లపాటు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని అడ్డుకున్నా ధర్మమే గెలుస్తుందని నమ్మినం అన్నారు. కేసులన్నీ పోయినాయి ప్రాజెక్టులకు అనుమతులు రావడంతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కంప్లీట్ చేసుకుంటున్నాం. శ్రీశైలం నుంచి పాలమూరు రంగారెడ్డిని స్టార్ట్ చేసి నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివేన, ఉదండాపూర్ రిజర్వాయర్లు నిర్మించుకున్నామన్నారు. పాలమూరు ప్రాజెక్టును ప్రారంభించుకున్నామని, మరో మూడు నాలుగు నెలల్లో రిజర్వాయర్లలో నీళ్లు వస్తాయి.. పాలమూరు కరువు అనేది లేకుండా చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ నాయకుల భావ దారిద్రం వల్ల 60 ఏండ్లు గోసపడ్డాం.. కాంగ్రెస్ పార్టీ మనల్ని వలసలు పోయేటట్లు చేసింది. మోసపడ్డాం తెలంగాణ ఉరికే రాలేదు ఎంతోమంది ఆత్మబలి దానాలు, విద్యార్థుల చావులు నేను కూడా చావు నోట్లో తలకాయ పెట్టి వస్తే తప్పా తెలంగాణ ఇయ్యలే..అని గుర్తు చేశా రు. పాలమూరు ప్రాజెక్ట్ కట్టుకున్నం.. ఇదే కాంగ్రెస్ దరిద్రులు అది కట్టొద్దు.. కడితే లక్ష్మారెడ్డికి పెరొస్తది, శ్రీనివాస్ గౌడ్‌కు, కేసీఆర్‌కు పేరొస్తదని అడ్డుకున్నారు. ఉద్దండాపూర్ పూర్తయితే జడ్చర్ల నెత్తిమీద కరివెన ఉంటది. ఈ రెండు రిజర్వాయర్ల ద్వారా లక్షా యాభై వేల ఎకరాలకు నీరు పారి ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతది, కరువు కన్నెత్తి కూడా చూడదని వివరించారు. గతాన్ని ఇప్పుడు పరిశీలిస్తే పాలమూరు పచ్చబడ్డది.. ఎక్కడ చూసినా పచ్చని పంట పొలాలు దర్శనమిస్తున్నాయన్నారు. ఎక్కడ చూసినా అద్భుతమైన సీన్ కనపడుతుంది. గతంలో దుందుభీ నది దుమ్ము కొట్టుకుపోయి ఉండే... ఇప్పుడు చెక్ డాములు నిర్మించడంతోఎక్కడ చూసినా నీళ్లు ఆగుపిస్తున్నాయన్నారు. ఒక దుమ్ము కొట్టుకుపోయిన దుందుభీ ఇప్పుడు జీవనదిలా పారుతుంటే సంతోషమేస్తుందని అన్నారు. రేపు పాలమూరు ఎత్తిపోతల పూర్తయితే ఈ జిల్లా రూపురేఖలే మారుతాయని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, చల్లా వెంకట్రామిరెడ్డితోపాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జడ్చర్లను ఐటీహబ్‌గా మారుస్తాం..

జడ్చర్లటౌన్, అక్టోబర్ 18 : పోలేపల్లి సెజ్ పరిశ్రమలకు కేంద్రంగా మారింది.. జడ్చర్లను ఐటీహబ్‌గా తీర్చిదిద్దే బాధ్యత నాది అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. బుధవారం జడ్చర్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగసభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. జడ్చర్ల అన్ని రకాల బ్రహ్మాండంగా అభివృద్ధి దిశలో ఉందని.. రాబోవు రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. పాలమూరు జిల్లా నా గుండెలో ఉంటుందని.. పాలమూరు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుతో జిల్లా రూపురేఖలు మారుతాయని కేసీఆర్ స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడికి పోయినా దుఃఖం వచ్చేది. దీంతో ప్రొఫెసర్ జయశంకర్ సార్ మహబూబ్‌నగర్ దరిద్రం పోవాలంటే మీరు ఖచ్చితంగా ఇక్కడ ఎంపీగా పోటీ చేయాలని ఆయన చెబితేనే మహబూబ్‌నగర్ ఎంపీగా పోటీ చేసినప్పుడు జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముందుండి పార్లమెంట్ ఎన్నిక తన భుజాన వేసుకొని నన్ను ఎంపీగా గెల్పించిండని చెప్పారు. మొదటి నుంచి నా వెన్నంటి ఉన్న ఆయన నాతోపాటు మంత్రిగా చేసిండని గుర్తు చేశారు. లక్ష్మారెడ్డి పట్టుదల గల నాయకుడు..ఎన్నికల్లో బ్రహ్మాండమైన మెజార్టీతో లక్ష్మారెడ్డిని మరొక్కసారి గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన జనం చూస్తే లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని కేసీఆర్ నొక్కి చెప్పారు.

# 14 స్థానాలను సీఎంకు కానుకగా ఇస్తాం

- పనిచేసే వారికే ప్రజలు అండగా ఉన్నారు
- రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే
- వచ్చే ఐదేండ్లలో జడ్చర్ల రూపురేఖలు మారుస్తాం
- పీఆర్ఎల్ఐతో 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి


జడ్చర్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాదసభలో మాట్లాడుతున్న జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

జడ్చర్ల, అక్టోబర్ 18 : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 14 స్థానాలకు 14 స్థానాలు గెలిచి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్లలోని నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాదసభలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాం లో జడ్చర్ల నియోజకవర్గంలో అన్నివిధాలా అభివృద్ధి జరిగిందని చెప్పారు. గత పాలకుల హయాంలో 30 శాతం ఉన్న రహదారులు బీఆర్ఎస్ ప్రభు త్వం వచ్చాక అన్ని గ్రామా లు, పట్టణాల్లో వందశాతం బీటీ రోడ్లు, సీసీ రోడ్లు పూర్తి చేశామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆర్థికంగా ఎదిగి సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతోనే అన్ని పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయ న్నా రు. వెనుకబడిన పాలమూరు జిల్లా తెలంగాణ ఏర్పాటు తర్వాత ఎంతో అభివృద్ధి దిశలో పయనిస్తున్నదన్నారు. గతంలో తాగునీటి కోసం ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని, ఆడబిడ్డలు తాగునీటి కోసం ఖాళీబిందెలతో కిలోమీటర్ల కొద్ది నడిచి వెళ్లేవారని, ఆడబిడ్డల నీటికష్టాలను తొలగించాలన్న ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు ఇచ్చి ఆడబిడ్డల నీటి కష్టాలను తొలగించారని చెప్పా రు. గతంలో పేదరికంతో ప్రజలకు తిండికి ఇబ్బంది ఉండేదని, కానీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు ప్రాజెక్టులు నిర్మించి ప్రజలకు ఫలాలను అందించారని దాంతో ప్రజలు సంతోషంగా పండుగలు జరుపుకొనే స్థాయికి వచ్చారన్నారు. పనిచేసేవారికే ప్రజలు అండగా ఉన్నారని, రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్ర భుత్వమే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టులో భూములు, ఇండ్లు కోల్పోయిన వల్లూర్, ఉదండాపూర్ గ్రామస్తులకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. పాలమూరు – రంగారెడ్డి లిఫ్టు పూర్తయితే జడ్చర్ల నియోజకవర్గంలో దాదాపు 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని, వ్యవసాయంపై ఆధారపడి జీవించే కులవృత్తుల వారికి సైతం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. పీఆర్ఎల్ఐ ప్రాజెక్టు పనులకు నిరంతరం ప్రతిపక్ష పార్టీలు కోర్టుల్లో కేసులు అడ్డుకునేందుకు యత్నించినా వాటిన్నింటినీ ఎదుర్కొని పూర్తి చేస్తున్నామ ని చెప్పారు. అదేవిధంగా జడ్చర్ల పట్టణంలో జనాభా 40 వేల నుంచి లక్షకు పైగా చేరిందని, దాంతో పట్టణం నలువైపులా విస్తరించిందన్నారు. అందుచేత పట్టణానికి బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయడంతోపాటు ట్రాఫిక్, రూరల్ పోలీసుస్టేషన్ల ఏర్పాటు చేయాలని, ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని అందజేయాలని సీఎం కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశా రు. కార్యక్రమంలో ఎక్సైజ్, క్రీడాశాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి, దేశపతి శ్రీనివాస్, మాజీ స్పీకర్ మదుసూదనాచారి, జెడ్పీ చైర్మన్లు స్వర్ణాసుధాకర్‌రెడ్డి, శాంతకుమారి, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజినీసాయిచంద్, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, సంగీత, నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి, సింగిల్ విండో చైర్మన్ సుదర్శన్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, సర్పంచులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్లు, ముడా డైరెక్టర్లు, బీఆర్ఎస్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.